



2లో

## ఎయంసీ చైర్మన్ గా షంషీర్ ఆలీబేగ్.. వైస్ చైర్మన్ గా పానుగంటి మురళీ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 26 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 20

### మోదీ తో వర్చువల్ విధానం ద్వారా

# ముఖాముఖి కార్యక్రమంలో ఎన్ఎస్ విద్యార్థులు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: నూతన ఓటర్లు ప్రధాని నరేంద్ర మోదీ తో వర్చువల్ గా మమేకం అయ్యారు. గురువారం దేశ వ్యాప్తంగా 5 వేల ప్రదేశాల్లో 50 లక్షల మంది నూతన ఓటర్లతో మోడీ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 120 ప్రదేశాల్లో 1.2 లక్షల నూతన ఓటర్లతో ఈ కార్యక్రమం జరిగింది. మార్కాపురం నుంచి యన్.యస్. అగ్రికల్చర్ కాలేజి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజెవై యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నాదెళ్ళ చంద్రమౌళి , పానుగంటి శ్రీనివాసరావు (ఓం సాయి వికాస్ విద్యానికేతన్, ప్రిన్సిపాల్),

..2వ పేజీలో





# శక్తి మేర పనిచేస్తేనే అధికారం

### - మాజీ ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్,కొనకనమిట్ల: ప్రతీ కార్య కర్త శక్తి మేర పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని పెదారికట్ల గ్రామ పంచాయతీ, చినారికట్ల గ్రామ పంచాయతీ లోని బూత్ కమిటీ

..2వ పేజీలో



### ప్రలోభాలకు లొంగకుండా

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

అగ్నిన్యూస్,మార్కాపురం:ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అధ్వర్యంలో గురువారం పట్టణంలో ర్యాలీ

2లో

## నాగేళ్ళముడుపు లో పర్యటించిన విఘ్నేష్ రెడ్డి



అగ్ని న్యూస్, తర్లుపాడు: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కుమారుడు కందుల విఘ్నేష్ రెడ్డి తర్లుపాడు మండలం లోని నాగేళ్ళముడుపు గ్రామం లో " భవిష్యత్తు గ్యారెంటీ "కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ సీతారామయ్యకు అవార్డు




అగ్ని న్యూస్,గిద్దలూరు: ఓటర్ల జాబితా కూర్పులో ప్రతిభ కనబరిచిన గిద్దలూరు తహసీల్దార్ సీతారామయ్య కు బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీస్ (ఏఈఆర్) అవార్డుకు ఎంపిక య్యారు. విజయవాడ లో జరగనున్న కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నారు. ఈసందర్భంగా ఆయనకు అధికారులు, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## ఎయంసీ చైర్మన్ గా షంషీర్ ఆలీబేగ్.. వైస్ చైర్మన్ గా పానుగంటి మురళీ

మార్కాపురం: మార్కాపురం ఏఎంసీ చైర్మన్ గా ఏవన్ గ్లోబల్ విద్యాసంస్థల అధినేత మీర్జా షంషీర్ ఆలీబేగ్ ను, వైస్ చైర్మన్ గా పానుగంటి మురళీ ని ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరితో పాటు సయ్యద్ మఖ్బుల్ బాష, పియల్పీ యాదవ్,ఇట్లూరి శారద గౌడ్,తూంపాటి ఆంజనేయులు,పేరూరి లక్ష్మీదేవి, షేక్ నూర్జహాన్,ఓర్సు పటమ్మ,వేశపోగు రాజు,కోల వసంత కుమారి, శ్రీరాం అంకమ్మ, చక్కా సత్యనారాయణ, వూటుకూరి సురేష్,కర్నా రమాదేవి లను మెంబర్ లుగ ఎంపిక చేశారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డిగౌరవ చైర్మన్ గా వ్యవహరిస్తారు.

## మోదీ తో వర్చువల్ విధానం ద్వారా ముఖాముఖి కార్యక్రమంలో ఎన్ఎస్ విద్యార్థులు

కళాశాల అసోసియేట్ డీన్ ఆర్.వి.యస్.కె. రెడ్డి,ఏఓ బ్రహ్మారెడ్డిలు పాల్గొన్నారు.'నా మొదటి ఓటు దేశం కోసం.. నా మొదటి ఓటు మోదీ కోసం.. నా మొదటి ఓటు దేశ అభివృద్ధి కోసం' అనే ఆలోచనతో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, భారతీయ జనతా యువ మోర్చా నాయకులుప్రధాని మోదీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ యువత సమగ్ర అభివృద్ధికోసం చేపట్టిన కార్యక్రమాలను, మంజూరు చేసిన జాతీయ సంస్థలు, విడుదల చేసిన వేలాది కోట్ల నిధుల గురించి సమగ్రంగా వివరించారు. దేశఅభివృద్ధిలో యువత భాగస్వామ్యం గురించి సూచించారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మోదీ నాయకత్వంలో అందిస్తున్న రాయితీతో కూడిన సహకారం గురించి వివరించారు. కార్యక్రమంలో బిజెవైఎం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా కోశాధికారి కొప్పరపు రామ్నాథ్, మార్యాపురం మండల అధ్యక్షులు వేణుగోపాల్రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి మేర పనిచేస్తేనే అధికారం

సభ్యులతో ఆయన గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ బూత్ కమిటీలు ప్రతి ఇంటిని సందర్శించాలని రాబోయే ఎన్నికలకు వచ్చే రెండు నెలలు చాలా కీలకమని ప్రతి ఒక్కరూ తమ శక్తి మేర పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోరబోయిన బాబురావు,నాయకులు,ఆయా బూత్ కమిటీ సభ్యులు,గ్రామ తెలుగుదేశం నాయకులుపాల్గొన్నారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో డబ్బు,మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులు,ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. రవీంద్ర, మండల తహశీల్దార్ మంజునాథ రెడ్డి, యం పి డి వో తోట చందన, యమ్ ఇ వో బి. రామ దాస్ నాయక్,నియోజక వర్గ ఎన్నికల ప్రత్యేక అధికారిణి భాగ్య లక్ష్మి, ఆర్ఐ రాయపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాజెక్టు పూర్తి అయినట్లు చెప్పుకోవడం హాస్యాస్పదం

### - జనసేన నేత కాశీనాథ్

అగ్ని న్యూస్,మార్కాపురం:వైఎస్సార్సీపీ నాయకులు వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండానే, పూర్తి అయినట్లు చెప్పుకోవడం హాస్యాస్పదం అని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ తెలిపారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ ప్రకాశ ప్రాంత ప్రజల ప్రజాగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని ప్రాజెక్ట్ యొక్క రెండు టన్నెల్స్ పూర్తి అయ్యాయని ముఖ్యమంత్రి కి కృతజ్ఞత పేరుతో వారికి, వారే చెప్పుకోవటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. వాస్తవానికి రెండో టన్నెల్ పూర్తి కావడానికి మరో ఎనిమిది నెలలు పడుతుందని నిపుణుల అంచనా అని ప్రస్తుతం డిజైన్ ని పట్టించుకోకుండా వాల్ ప్లాస్టింగ్ చేసి మమ అని పించారన్నారు. వచ్చే ఎన్నికలలో లబ్ధి పొందాలనే తాపత్రయం తప్ప నాణ్యమైన నిర్మాణాన్ని చేపట్టలేదనీ, టన్నెల్ వాల్ కి రింగ్ లు అమర్చి నిర్మాణం పూర్తి కావడానికి సమయం పడుతుందని చెప్పారు.వైఎస్సార్సీపీ నాయకులు వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులకు అర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా ఎలా పూర్తి చేస్తారన్నారు. ముందుగా నిర్వాసితులకు పరిహారం చెల్లించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కాశీ నాథ్ తెలిపారు. అలాగే వైఎస్సార్సీపీ నాయకులు వెలిగొండ ప్రాజెక్ట్ అన్ని టన్నెల్స్ పూర్తి అయ్యాయని తెలిపినందున ప్రాజెక్ట్ టన్నెల్స్ నాణ్యత సందర్శనకు అఖిల పక్ష నాయకులతో, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హుండీ ఆదాయం రూ.7,86,388



అగ్ని న్యూస్, మార్కాపురం: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన హుండీ ఆదాయం రూ.7,86,388 లు వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి గొలమారు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేవాలయంలోని ఉభయ ఆలయాల్లో ఉన్న హుండీల లెక్కింపు ద్వారా 7,86,388 రూపాయలు,కాగా ఈ మొత్తము కూడా 3 నెలల కాలంలో హుండీ ఆదాయంగా వచ్చిందని ఈ ఓ తెలిపారు. హుండీ లెక్కింపు దేవాదాయ ఇన్స్పెక్టర్ బి నాగ మల్లేశ్వర రాజు, పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి మహిళా భక్త బృందం మహిళలు పాల్గొన్నారు.

## టమాటా లోడుతో వెళ్తున్న లారీ బోల్తా



అగ్ని న్యూస్, కంభం: బేస్తవారపేట మండలంలోని సోమవారిపేట గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అనంతపురం నుంచి అమరావతికి టమాటా రోడ్డుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొలాలలో బోల్తా పడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్, క్లీనరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. టమాటా లోడును అనంతపురం నుంచి అమరావతికి తీసుకు వెళ్తుండగా ఈ సంఘటన జరిగిందని లారీ డ్రైవర్ వెల్లడించారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth



## బోడపాడులో వికసిత భారత్ సంకల్పయాత్ర



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని బోడపాడు గ్రామంలో వికసిత భారత్ సంకల్పయాత్ర చివరి రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ భారత ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశంలోని పేదవర్గాల వారి అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పధకాల ను ఎలా పొందాలి అనే విషయం మార్కాపురం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి పి వి కృష్ణారావు వివరించారు. ఎంపీడీఓ తోట చందన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు సురేష్ , ఉపాధ్యక్షులు శ్రీనివాస్,సంచార జాతుల కన్వీనర్ ఆరబోలుచంద్ర శేఖర్ , భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చా బీసీ ఆధ్యయన కమిటీ, 56 బి సి కులాల కార్పొరేషన్ రాష్ట్ర కన్వీనర్ కేతిగుంట్ల సుబ్బారాయుడు , భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లాలీగల్ సెల్ కన్వీనర్ రామయ్య, ఐ టి విభాగం నాయకులు కోట పాటి శ్రీకాంత్, వివిధ విభాగాల ప్రభుత్వ ముఖ్య అధికారులు కార్యక్రంలో పాల్గొన్నారు.

## 3 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ



అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతమ్మ, పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి మార్కాపురం పట్టణంలోని 3 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెడలి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో న పట్టణ తెలుగు మహిళలు, 3 వార్డ్ తెలుగు మహిళలు , పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలోనే కమలం గూటికి చేరనున్న ఏలూరి ?



అగ్ని న్యూస్,మార్కాపురం: ఎస్కెడి యూనివర్సిటీ నాటి విద్యార్థి ఉద్యమ నేత, మాజీ అధ్యక్షులు, ప్రకాశం జిల్లా సీనియర్ రాజకీయ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి త్వరలో బీజేపీలో చేరడం లాంఛనంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు పూర్తయినట్లు తెలుస్తోంది. కొంతకాలంగా అసంతృప్తితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న ఏలూరి రామచంద్రా రెడ్డి త్వరలోనే కాషాయ కండువా కప్పుకోబోతున్నట్టు అయన అభిమానులు పేర్కొంటున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలన పట్ల ఆకర్షితులైన డాక్టర్ ఏలూరి బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నారు. స్వతహాగా హిందూ సంప్రదాయలపై ఆసక్తి కలిగిన ఏలూరి, ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో జరుగుతున్న పలు ఆలయాల అభివృద్ధికి ఫిదా అయ్యారు. కొద్దిరోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రాజకీయాలపై ఏహ్యాభావంతో ఉన్న ఏలూరి వచ్చే రోజుల్లో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో దేశ వ్యాప్తంగా రామరాజ్య స్థాపన జరగాలని, ఏపీలోనూ బీజేపీని గ్రామగ్రామన విస్తరింపజేయాలని, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన భావిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బలమైన సంబంధాలు ఉన్న ఏలూరి రామచంద్ర రెడ్డి ముఖ్యంగా ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని మార్కాపురం, ఎర్రగొండపాలెం ఏరియాలలో బలమైన నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నారు బీజేపీ ఎదుగుదలకు ఏం చేస్తే బాగుంటుందన్న దానిపై డాక్టర్ ఏలూరి పలు సర్వేలు సైతం నిర్వహించారు. ఏపీలోని బీజేపీ ముఖ్య నాయకులతో మంతనాలు జరిపిన ఏలూరి పార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా, మనసా, వాచా నిర్వర్తించాలన్న ఆలోచనలో ఉన్నారని ఓవైపు ప్రధాని నరేంద్ర మోదీకి దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఇమేజ్ ని ఏపీలో బిజెపి బలోపేతానికి వినియోగించుకోవాలని ఏలూరి ఆలోచిస్తున్నట్లు సమాచారం .

## టి డి పి తోనే రాష్ట్రానికి భవిష్యత్తు



అగ్ని న్యూస్,మార్కాపురం: టి డి పి తోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని మార్కాపురం క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి తనయుడు కందుల రోహిత్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని రాయవరం గ్రామం లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలను వివరిస్తూ సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలని 2024 సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి , తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.




# భవిష్యత్తు టీడీపీదే

## - పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం

అగ్ని న్యూస్, దర్శి: రాష్ట్రంలో అణగారిన వర్గాలుగా ఉన్న బలహీన వర్గాలకు ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సమాజంలో వారికి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిన పార్టీ టిడిపి అని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం అన్నారు.టిడిపి ఆధ్వర్యంలో జయహో బీసీ మహాసభ గురువారం మండల కేంద్రమైన కురిచేడు పట్టణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై శాసనాల మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో మొట్ట మొదటిసారిగా 33శాతం బీసీలకు రిజర్వేషన్లను అందించి పంచాయతీ సర్పంచులుగా, ఎంపీపీలుగా, జిల్లా పరిషత్తు సభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా రాజకీయంగా ఉన్నత స్థాయి కల్పించిన మహానేత స్వర్గీయ ఎన్టీ రామా రావు అని అన్నారు.మొట్టమొదటి నుండి టిడిపి అట్టడుగు వర్గాలు ముఖ్యంగా బీసీల పక్షపాతిగా ఉంటూ వచ్చిందని,ఎన్టీఆర్ ఆశయాలే చంద్రబాబు లక్ష్యాలుగా పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అన్నారు.బీసీలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేశామని పదేపదే గొప్పలు చెబుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆచరణలో మాత్రం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా ఉత్సవ విగ్రహాలుగా మాత్రమే ఉంచారని విమర్శించారు.ఆయా కార్పొరేషన్ అధ్యక్షులకు డైరెక్టర్లకు వారి ఆఫీసు ఎక్కడుందో నేటికీ తెలియదని విమర్శించారు.కేవలం రాజకీయంగా లబ్ధి పొందేందుకు, ఓట్ల కోసం మాత్రమే జగన్మోహన్ రెడ్డి బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని విమర్శించారు.గత టిడిపి హయాంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అత్యంత కీలకమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని బీసీ వర్గానికి చెందిన పుట్ట సుధాకర్ యాదవ్ కు కట్టబెట్టడం జరిగిందని అంతే కాకుండా మంత్రివర్గంలో అత్యంత కీలకమైన శాఖలు అప్పజెప్పి బీసీలకు స్వేచ్ఛ ను అందించిన పార్టీ టిడిపి అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు వైపు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని శాసనాల ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలోని రాజుపాలెం గ్రామంలో 25 లక్షలకు పెరిగిన ఆరోగ్య శ్రీ కార్డులను యంపీడీఓ సాంబశివరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వైసిపి నాయకులు వరప్రసాద్ రావు,హెల్త్ వర్కర్ వెంకట రమణ, వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో మేధా దక్షిణామూర్తి హోమం





అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం లో వెలసియున్న జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం పౌర్ణమి సందర్భంగా మేధా దక్షిణామూర్తి హోమం నిర్వహించారు. అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి మేధాశక్తి ధారణ బలం పరీక్షల్లో ఉత్తీర్ణత కలుగుతుంది అని ఆలయ కమిటీ చైర్మన్ వాలిచర్ల కేశవరావు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, దర్మకర్తలు పాల్గొన్నారు.



# ఉత్తమ ఈఓ గా ఈదుల



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. ఆయన నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారుల చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకోనున్నారు. ఈదుల చెన్నకేశవరెడ్డి త్రిపురాంతకం ఈఓ గానే కాక, మార్కాపురం శివాలయం, వెలుగొండ వెంకటేశ్వర స్వామి ఆలయం, గ్రూప్ టెంపుల్స్ కి ఈఓ గా వ్యవహారిస్తున్నారు. ఉత్తమ ఈఓ గా ఎంపిక కావడంతో ఈదుల చెన్నకేశవరెడ్డి ని పలువురు అభినందించారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)